జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 16 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :26 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# మంచిగా చదువుకుంటే
# మనీ ప్రైజ్




## తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితోనే..
# కులగణన

- తెలంగాణను ఆదర్శంగా తీసుకునే కేంద్రం జనగణనలో కులగణనను చేర్చింది
- త్వరలోనే ఆన్‌లైన్‌లో ప్రజావాణి... ఎక్కడి నుంచైనా అర్జీలు పంపవచ్చు
- విద్యాసంస్థల్లో వివక్ష నిర్మూలనకు త్వరలో రోహిత్ వేముల చట్టం
- సినీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు
- 2.5 లక్షల మందికి కొత్తగా పింఛన్లు
- మూసీ, ఫ్యూచర్ సిటీ నిర్వాసితులకు పరిహారం... త్వరలో నెక్స్‌ట్--జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ
- స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- గోల్కొండ కోటపై జాతీయజెండాను ఆవిష్కరించిన సీఎం



హైదరాబాద్

'రాష్ట్రంలో కులగణన చేసి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. జనగణనలో కులగణన చే యాలన్న తెలంగాణ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో చేసిన కులగణన నివేది కను కేంద్రానికి పంపించాం. దీనితో కేంద్రం కులగణన చేయాలని నిర్ణయం తీసుకోవడానికి దోహదపడింది. దేశంలోనే సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించి కులాల వారీగా సామాజిక స్థితిగతులను వెల్లడించాం. 59 ఎస్సీ ఉపకులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించి వ ర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర - మిగతా3లో

# వరుణ యాగం కాదు పాపాల నివారణ యాగం

## రేవంత్ పాలనపై డాక్టర్ మెతుకు ఆనంద్ ఫైర్

## రేషన్ కార్డుల నుంచి విద్యా వ్యవస్థ వరకు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

రాష్ట్రంలో ప్రజా సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన.. "ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఇతర కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది వరుణ యాగం కాదు.. పాపాల నివారణ యాగం" అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేషన్ కార్డులపై సీఎం ఫొటో ఎందుకు.? నూతన రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మెతుకు ఆనంద్ ప్రశ్నలు సంధించారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు..
# నిరంతర ప్రక్రియ

- అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన
- ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ
- స్మార్ట్ రేషన్ కార్డు కుటుంబానికి గౌరవం, భరోసా అని వ్యాఖ్యలు




హైదరాబాద్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. - మిగతా3లో

# అమరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం



# వరుణ యాగం కాదు పాపాల నివారణ యాగం.

**రేవంత్ పాలనపై డాక్టర్ మెతుకు ఆనంద్ ఫైర్**

**రేషన్ కార్డుల నుంచి విద్యా వ్యవస్థ వరకు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15( ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ప్రజా సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.
రాష్ట్ర ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన.. "ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఇతర కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది వరుణ యాగం కాదు.. పాపాల నివారణ యాగం" అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేషన్ కార్డులపై సీఎం ఫొటో ఎందుకు.? నూతన రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మెతుకు ఆనంద్ ప్రశ్నలు సంధించారు. లబ్ధిదారుల ఫొటోలకు బదులుగా సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను రాజకీయ ప్రచారానికి వేదికగా మార్చడం సరికాదన్నారు. విద్యా వ్యవస్థపై తీవ్ర ఆరోపణలు: రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా గాడితప్పిందని ఆయన ఆరోపించారు. ఆగస్టు 15 నాటికీ అనేక మంది విద్యార్థులకు యూనిఫాంలు,





విద్యా కిట్లు అందకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో టార్చ్‌లైట్ వైద్యమా.? ప్రభుత్వ ఆసుపత్రుల్లో విద్యుత్ సమస్యలు నెలకొనడం పట్ల కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ఆసుపత్రుల్లో మొబైల్ టార్చ్‌లైట్ల వెలుతురులో వైద్యం అందించే పరిస్థితులు రావడం రాష్ట్ర పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. "బాణామతి, క్షుద్ర పూజలతో పాలన సాగుతుందా?" బాణామతి, క్షుద్ర పూజల అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై మెతుకు ఆనంద్ తీవ్ర విమర్శలు
చేశారు. ప్రజల అసలు సమస్యలపై దృష్టి పెట్టకుండా వివాదాస్పద అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం తగ్గుతోందన్నారు. తెలంగాణలో పాలన హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక తరహాలో గందరగోళంగా మారుతోందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం, రేషన్ కార్డులు తదితర కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు.

# మంచిగా చదువుకుంటే మనీ ప్రైస్

**అప్పట్లో ప్రకటించిన జనగామ సర్పంచ్ అరుణ**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు నగదు బహుమతులు**

**ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి**

**జనగామ గ్రామ సర్పంచ్ అరుణ**

**మంబాపూర్ గ్రామ సర్పంచ్ భార్గవి**

**పెద్దేముల్, ఆగస్టు 15, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంబా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025--2026 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల్లో 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు రూ.5 వేల నగదు బహుమతి అందజేస్తానని గతంలో ప్రకటించిన జనగామ సర్పంచ్ అరుణ తన మాటను నిలబెట్టుకున్నారు. శనివారం రోజు 80 వ



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ అరుణ మండల స్థాయిలో 545 మార్కులు సాధించిన యం రాధిక, 525 మార్కులు సాధించిన
పి శ్రీవాణి,503 మార్కులు సాధించిన వైష్ణవి లకు ఒక్కొక్కరికి ఐదు వేల నగదు బహుమతిని అందజేశారు. అలాగే స్థానిక హిందీ ఉపాధ్యాయుడు సుధాకర్ మండల టాపర్గా నిలిచిన రాధిక అనే విద్యార్థినికి సిల్వర్ మెడల్ అందజేసి అభిందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు జనగామ గ్రామ సర్పంచ్ ఎస్ అరుణ ఒక్కొక్కరికి రూ 5 వేల చొప్పున రూ 15 వేల రూపాయల నగదు బహుమతిని అందజేయడం అభినందనీయమని మంబాపూర్



సర్పంచ్ భార్గవి పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్య త్తులో కూడ మరింత కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యా ర్థులు చదువుతో పాటు క్రమ శిక్షణ,మంచి సంస్కారాలను అలవర్చుకుని గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసు కురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మోహిజ్, గ్రామ పెద్దలు ప్రకాశం, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,ఉపాధ్యాయులు ఆనంద్, సుధాకర్, వార్డ్ సభ్యుడు ధనరాజ్, స్థానిక గ్రామ ప్రజలు, పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సప్తధార.. భారత్ అభివృద్ధికి మోదీ మాస్టర్‌ప్లాన్ ఇదే

**న్యూఢిల్లీ :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైన ఏడు రంగాలను 'శక్తి సప్తధార'గా అభివర్ణించారు. దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఈ ఏడు శక్తులను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ.. తయారీ రంగం, రైతులు, సాంకేతికత, గతిశక్తి, రక్షణశక్తి, హరిత ఇంధనం, సాఫ్ట్ పవర్‌ను భారత్ బలాలుగా పేర్కొన్నారు. ఈ రంగాల్లో వేగంగా ముందుకు సాగితే దేశ వృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని చెప్పారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త నినాదాన్ని అందించారు. సప్తధార శక్తి పేరుతో ఆయా రంగాలకు, వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రకటించారు. ముఖ్యంగా యువతరానికి ఇచ్చే ప్రయార్టీని మోదీ పదే పదే హైలైట్ చేశారు. జెన్‌జీ ఉద్యమాల నేపథ్యంలో వారి విషయాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే తన సంకల్పాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే సంకల్పం, దేశ ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ సంకల్పం ప్రపంచం భారతదేశాన్ని భిన్నంగా చూసేలా చేసిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ రోజు భారత్ ఒక గొప్ప కలను కంటోంది. కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని పూర్తి సంకల్పంతో కలలు కంటోంది. ఆ కల ఏమిటంటే, 2047లో భారతదేశం తన స్వాతంత్ర్యానికి 100 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు, మనం కచ్చితంగా 'అభివృద్ధి చెందిన భారత్‌ను ' నిర్మించి, దానిని సాకారం చేస్తాం. 140 కోట్ల మంది పౌరుల కృషి, ప్రయత్నాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించాలని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలని సంకల్పించినప్పుడు, అది యావత్ ప్రపంచం ముందు భారత్ ధైర్యానికి నిదర్శనంగా నిలుస్తుందని, భారత్‌పై ప్రపంచ దృక్పథాన్ని మార్చుకునేలా చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు. భారత్ కలలు, సంకల్పం గొప్పగా ఉండాలని, ఎందుకంటే గొప్ప లక్ష్యాలు దేశ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చడంలో సహాయపడతాయని ప్రధాని మోదీ అన్నారు. "మన కలలు, సంకల్పం గొప్పగా ఉండాలి, ఎందుకంటే అవి మన సామర్థ్యాలను కొత్త శిఖరాలకు



చేర్చడంలో సహాయపడతాయి" అని ఆయన అన్నారు. 12 ఏళ్లలో దేశంలో జరిగిన మార్పులను, వివిధ రంగాల్లో పెరిగిన ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ కాలంలో రక్షణ రంగ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ దాదాపు ఏడు రెట్లు, ఆధునిక రైల్వే కోచ్‌ల ఉత్పత్తి 21 రెట్లు, మొబైల్ ఫోన్ల తయారీ 33 రెట్లు పెరిగాయని తెలిపారు. ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య, అలాగే పేటెంట్ల సంఖ్య కూడా దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ప్రధానమంత్రి ప్రకారం, డిజిటల్ లావాదేవీలు దాదాపు 100 రెట్లు పెరిగాయి. 25 కోట్ల మంది పౌరులు పేదరికాన్ని అధిగమించి దాని నుంచి బయటపడ్డారు. ఒకప్పుడు మనల్ని 'ఫ్రాజైల్ 5' (అతి బలహీనమైన ఐదు దేశాలు)లో ఒకటిగా పరిగణించేవారు. నేడు, మనం ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా పరిగణిస్తున్నారు. 2014 నాటికి, ప్రపంచం మనల్ని 'ఫ్రాజైల్ 5' జాబితాలో బంధించింది. గత 12 సంవత్సరాలుగా, మనం వేగంగా పురోగమిస్తున్నాం. ఇరాన్-అమెరికా ఉద్రిక్తతను ప్రస్తావిస్తూ, ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి తాము సన్నాహాలు చేశామని, అవి ఫలించాయని అన్నారు. ఇంధన భద్రత ప్రస్తుత అవసరమని ప్రధాని మోదీ అన్నారు. "ఇంధనం లేకుండా ఈ నూతన ప్రపంచంలో ముందుకు సాగడం కష్టంగా మారింది. మనకు భారీ మొత్తంలో ఇంధనం అవసరం. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను లక్ష్యంగా నిర్దేశించుకున్నాం."పెట్రోల్, డీజిల్, ఎరువులను ఆయుధాలుగా వాడుతున్నారని ప్రధాని మోదీ అన్నారు. చమురు, గ్యాస్ పేరిట ప్రజలను భయపెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మనం ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొన్నామని ప్రధాని మోదీ అన్నారు. కరోనావైరస్ కారణంగా అన్ని వ్యవస్థలు కుప్పకూలాయి. ఉక్రెయిన్ నుంచి పశ్చిమ ఆసియా వరకు... ప్రతిచోటా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. కానీ భారత్ సన్నాహాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. మనం మన బలాలపై నిలబడి ముందుకు సాగుతున్నాం. ఎర్రకోట ప్రాంగణం నుంచి ప్రధాని మోదీ, జెన్ జెడ్, జెన్ ఆల్ఫా తరాలకు ఒక ముఖ్యమైన కానుకను ప్రకటించారు. ఏడాదిలోగా కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉచిత కోచింగ్‌ను కూడా ఆయన ప్రకటించారు. "అభివృద్ధి చెందిన దేశంగా భారత్ సాగించే ప్రయాణంలో యువత పోషించాల్సిన పాత్ర చాలా పెద్దది. ఈ రోజు, ఎర్రకోట

## ఖాజాగూడ గ్రామం లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఖాజా గూడా గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం,గచ్చిబౌలి డివిజన్, ఖాజాగూడ గ్రామం లో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఆయన వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు, జిహెచ్ఎంసి సిబ్బంది,మహిళలు,పిల్లలు కూడా మొక్కలు నాటడంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. ప్రతి ఇంటి ముందు, ప్రతి వీధిలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత" అని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివరిలో నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను స్థానికులు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జంపన ప్రతాప్ జన్మదిన వేడుకలు





**బోయిన్ పల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలో శనివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జంపన ప్రతాప్ కేక్ కట్ చేయగా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు. తన జన్మదినాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన కంటోన్మెంట్ ప్రజలకు, ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలు తనకు మరింత బాధ్యతను పెంచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి మధుకర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొని జంపన ప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలిపారు

## అమరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

**సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహన్**

**సిడి తాండలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**





**కొత్తూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** ఓసర్పంచ్ గబ్రు చౌహన్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండలంలోని సీడీ తాండ గ్రామపంచాయతీ కార్యాలయం లో స్థానిక సర్పంచ్ గబ్రు చౌహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిడి తాండ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మాగాంధీ,నేతాజీ సుభాష్ చంద్రబోస్,అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్,సర్దార్ వల్లభాయ్ పటేల్,జవహర్‌లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వారి వీరోచిత పోరాటం వల్లే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు జటావత్ రాజేష్,జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్,బుజ్జి శంకర్ నాయక్,శ్రీను నాయక్,శాంతి శ్రీను నాయక్,నాగేష్ నాయక్, పత్తి శ్రీను నాయక్,తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలి

**సీనియర్ జర్నలిస్ట్, ఎన్నికల విశ్లేషకుడు ఎం.సతీష్ చందర్**




**హైదరాబాద్, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులకు తమ ఆసక్తులకు అనుగుణంగా రంగాలను ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలని సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత, ఎన్నికల విశ్లేషకుడు ఎం.సతీష్ చందర్ సూచించారు. శనివారం ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్కూల్ డైరెక్టర్ ప్రార్థనా మణికొండ సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి సతీష్ చందర్ విశిష్ట అతిథి, ప్రముఖ కవి, సోషల్ రిఫార్మర్ అవార్డు గ్రహీత ఎస్.రాజలింగంతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల వ్యవస్థాపకుడు వేదకుమార్ మణికొండ దూర దృష్టిని ప్రశంసించారు. స్కూల్ డీన్ జి.రామానుజుల, కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, సునీత ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జంపన ప్రతాప్



బోయిన్ పల్లి, ఆగస్టు 15 ప్రజాజ్యోతి: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు నంబర్ 1, 3, 6 పరిధిలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు.నేతాజీ నగర్, కడక్‌పుర, పెద్ద తొక్కట్ట, చిన్న తొక్కట్ట, బాపూజీనగర్, వనితా కాలనీ, సంజీవయ్య నగర్, మడ్‌ఫోర్ట్, అంబేద్కర్ నగర్, సికింద్రాబాద్ సిక్కు విలేజ్, సీతారాంపూర్ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కంటోన్మెంట్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమాల్లో కరణ్, షకీబ్, ముఖేష్, వరప్రసాద్, క్రాంతి, శశి, అర్షద్, ఫైజల్, చొటు, సులేమాన్, దుర్గయ్య, అజిత్, రాజేష్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, ఆగష్టు 15 (ప్రజా జ్యోతి) స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ఎంతోమంది మహనీయుల త్యాగాలను మననం చేసుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఐకమత్యంతో దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపూర్ కాలనీలో ఘనంగా జెండా పండుగ

చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసిన పాండు యాదవ్



**బోయిన్‌పల్లి, ఆగస్టు 15 ప్రజాజ్యోతి:** సీతారాంపూర్ కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కంటోన్మెంట్ మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాండు యాదవ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశాభివృద్ధిలో యువత, విద్యార్థులు బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం కాలనీలోని చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి, వారికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ జెండాలతో చిన్నారులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొనడంతో సీతారాంపూర్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.

# త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య భారత్

గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

జెండా ఆవిష్కరించిన సర్పంచ్ దయానంద్ గుప్తా



**కొత్తూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ దయానంద్ గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు.దేశ అభివృద్ధిలో యువత,విద్యార్థులు బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవకు గుర్తింపుగా ఏవో రేణుక చక్రవర్తికి ఉత్తమ పురస్కారం



**తలకొండపల్లి,ఆగస్టు15 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని ఉత్తమ మండల వ్యవసాయ అధికారిగా అవార్డుకు ఎంపికయ్యారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా తలకొండపల్లి మండల ఉత్తమ వ్యవసాయ అధికారిగా రేణుక చక్రవర్తిని పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా రేణుక చక్రవర్తిని మాట్లాడుతూ..మండలంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యసాయనికి కావాల్సిన ఎరువులు,ప్రభుత్వం నుంచి సబ్సిడీపై వచ్చిన యంత్రలను రైతులకు అందించి వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండటం వల్ల ప్రభుత్వం గుర్తించి పురస్కార పత్రాన్ని అందించందన్నారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా పురస్కార పత్రం అందుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.మండలంలోని రైతులకు మరింత సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ విజయం తన ఒక్కదానిదే కాదని,తలకొండపల్లి మండల రైతుల సహకారం మరియు అధికారుల బృందం కృషి ఫలితమని ఆమె కొనియాడారు.

# న్యూ బోయిన్‌పల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

.జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జక్కుల మహేశ్వర్ రెడ్డి



**బోయిన్‌పల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలోని న్యూ బోయిన్‌పల్లి కంసరి బజార్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జక్కుల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.అనంతరం కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, మహిళలు, ప్రజలు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. వేడుకల్లో దేశభక్తి గీతాలు, నినాదాలతో కంసరి బజార్ ప్రాంతం సందడిగా మారింది.

# మహనీయుల త్యాగాన్ని గుర్తుపెట్టుకోవాలి

మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కొత్తూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ..భారతదేశానికి స్వేచ్ఛను అందించిన మహనీయుల త్యాగాలను ప్రతిఒక్కరూ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు.దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడు తన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ విక్రం రెడ్డి,ఉప సర్పంచ్ స్వరూప, వార్డు సభ్యులు వరుణ్ గౌడ్,ప్రశాంత్,సురేందర్ రెడ్డి, సంతోష్ మధుసూదన్ రావు, జర్జి రెడ్డి,మోహన్ రెడ్డి, నాయకులు పెంటా రెడ్డి,పాపిరెడ్డి,దయానంద రెడ్డి, దామోదర్ రెడ్డి,శేఖర్ రెడ్డి, సుదర్శన్,రవీందర్ రెడ్డి,చిర్ర రాజు,నరేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,రఘురామ్ రెడ్డి,నర్సింహా గౌడ్,అంజి రెడ్డి,చిర్ర దర్శన్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జెండా ఎగరవేసిన కరస్పాండెంట్ ఓం ప్రకాష్ చారి



**కొత్తూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలో శ్రీ వాసవి అప్పర్ ప్రైమరీ స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ ఓంప్రకాష్ చారి ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం,అహింస,శాంతి, సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన వివరించారు.

# కేర్, ఆస్టర్ ఆసుపత్రుల్లో స్వాతంత్ర్య వేడుకలు



**హైదరాబాద్, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి)** : కేర్, ఆస్టర్ హాస్పిటల్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ సీఈఓ-ఇండియా-2 డాక్టర్ పవన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని కాపాడుతుంటే, ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది ప్రజల ఆరోగ్యం, ప్రాణాలను కాపాడుతున్నారని అన్నారు. వికసిత్ భారత్ - 2047 లక్ష్యానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జోనల్ సీఓఓ అభినవ్ జోషి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అజిత్ సింగ్, సీనియర్ వైద్యులు డాక్టర్ పి.సి.గుప్తా, డాక్టర్ వి.సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



**కొత్తూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపల్ పరిధిలోని జ్యోతిరావు పూలే విగ్రహ వద్ద 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కొత్తూరు మాజీ మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు.. బ్రిటిష్ పాలకుల అరాచకాలను ఎదురోడ్డిన ఎంతో మంది అమరుల ప్రాణ త్యాగాల వల్ల స్వాతంత్రాన్ని సాధించుకోగలిగాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బ్యాగరి యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవింద్ రెడ్డి,కరోళ్ల లక్ష్మయ్య,బండి కృష్ణ,రవి నాయక్,మేకల రాఘవేందర్ యాదవ్,వంశి, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్లో స్వాతంత్ర్య వేడుకలు




**హైదరాబాద్, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి)** : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ఐక్యత, అభివృద్ధికి విద్యార్థులు పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల అధ్యాపకులు మమ్మద్ సల్మాన్, మహమ్మద్ సిద్ధిక్, మమ్మద్ షఫీ ఉల్లా ఇమాన్, మహమ్మద్ సమీర్ ఆలం, మిస్సెస్ ఇమ్రానా ఫాతిమా, సమీరా ఫాతిమా, టీసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ జి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్లో స్వాతంత్ర్య వేడుకలు




**హైదరాబాద్, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి)** : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ఐక్యత, అభివృద్ధికి విద్యార్థులు పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల అధ్యాపకులు మమ్మద్ సల్మాన్, మహమ్మద్ సిద్ధిక్, మమ్మద్ షఫీ ఉల్లా ఇమాన్, మహమ్మద్ సమీర్ ఆలం, మిస్సెస్ ఇమ్రానా ఫాతిమా, సమీరా ఫాతిమా, టీసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ జి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ముచ్చింతల్ లోని స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, ఆగష్టు 15 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో'స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ' (సమతా మూర్తి కేంద్రం) ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి దివ్య మంగళాశాసనాలతో అహోబిల రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. త్రిదండి చిన్నజీయర్ స్వామి స్వయంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తిని మరియు ఆధ్యాత్మికతను మేళవించి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామీజీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు జెండా ఆవిష్కరణ అనంతరం చిన్నజీయర్ స్వామి భక్తులను మరియు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు:

ఆకట్టుకున్న విద్యార్థుల కవాతు

ఈ వేడుకల్లో నేత్ర (చీవేత్థు) విద్యార్థులు, జీవా (జీ×వాూ) గురుకులం విద్యార్థులు నిర్వహించిన పెరేడ్ విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా నేత్ర విద్యార్థులకు ఉన్న "అంతర్గత దృష్టి" వారి క్రమశిక్షణ, పట్టుదలలో స్పష్టంగా కనిపించిందని స్వామీజీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

దేశభక్తి గీతాలు, జాతీయ గీతాలాపనల మధ్య ముగిసిన ఈ వేడుకల్లో భక్తులు, ఆశ్రమ విద్యార్థులు, భద్రతా సిబ్బంది





మరియు పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు. సమతా మూర్తి శ్రీ రామానుజాచార్యుల వారి ఆశయాలైన సమానత్వం, సమ్మిళితత్వం మరియు సామరస్యాలను స్వాతంత్ర్య స్ఫూర్తితో ముడిపెడుతూ ఈ కార్యక్రమం అత్యంత స్ఫూర్తిదాయకంగా సాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద గురువు ఉ.వే. శ్రీమాన్ రంగరామానుజాచార్యులుగారు జిమ్స్ కాలేజి ప్రిన్సిపాల్ డా.ధోలేజీ, జీవ జాయింట్ సెక్రెటరి శ్రీమాన్ కృష్ణ స్వామీ సమతామూర్తి ప్రధాన అర్చక స్వామీ శ్రీమాన్ రఘు దత్తు స్వామీ తదితరులు పాల్కొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనల ప్రాధాన్యత లని సమీక్షస్తున్నాం

పంటల మార్పిడి ప్రోత్సహించే విధంగా
సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే విధంగా
పరిశోధనలు చేపడతాం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్, ఆగష్టు 15 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఈరోజు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.తొలుత పరిపాలనా భవనం లో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తర్వాత స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఘనంగా జరిగిన వేడుకల లో పాల్గొని ప్రసంగించారు. 90 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తో ఎందరో త్యాగాల ఫలితం గా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నుంచి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ వరకూ పాలకులు అమలు చేసిన అనేక కార్యక్రమాల వల్ల దేశం నేడు వ్యవసాయం, నీటి పారుదల, పారిశ్రామిక, ఆర్థిక రంగాలలో అసమానత ప్రగతి సాధించిందని జానయ్య వివరించారు.నేడు భారత దేశం ఇతర దేశాలకి ఆహార ధాన్యాలని ఎగుమతి చేసే స్థితి కి చేరుకుందన్నారు.

తెలంగాణా కూడా నేడు అన్ని రంగాలలోనూ అభివృద్ధి పథం లో పయనిస్తోందని జానయ్య అన్నారు. వరి ఉత్పత్తి లో తెలంగాణా నేడు దేశం లో అగ్ర స్థానం లో ఉందన్నారు. ఎల్ నినో వంటి సవాళ్ళ నేపథ్యంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధనల దిశ మారాల్సిన సమయం ఆసన్నమైందని జానయ్య పేర్కొన్నారు.అదే విధంగా పంటల సరళి లో గత పదేళ్ల లో వచ్చిన మార్పులని దృష్టి లో పెట్టుకుని పంటల మార్పిడి మరియు పంటల వైవిధ్యాన్ని రైతులలో ప్రోత్సాహించే దిశగా వ్యవసాయ పరిశోధనా ప్రాధాన్యత లని పూర్తిగా సమీక్షిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకి అనుగుణంగా పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలపై నూతన పరిశోధనలు ప్రారంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పరిశోధన, బోధన, టెక్నాలజీ ల వినియోగం లో విశ్వవిద్యాలయం వ్యూహాలు పునః సమీక్ష చేసుకోవాల్సిన



అవసరం ఉందన్నారు.ఏర్పాటు అయిన నాటి నుంచి విశ్వవిద్యాలయం సంపాదించుకున్న స్థానాన్ని పదిల పర్చుకోవాలని అల్దాస్ జానయ్య పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి లో ప్రతిభ కనపర్చిన చీజజ, చీూ క్యాడెట్ లకి ఉప కులపతి ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ వేడుకల లో ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ జి. వేణు గోపాల రెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాటిస్తే తప్పను.. సర్పంచ్ జగన్

పెంజర్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

క్రీడా విజేతలకు క్యాష్ ప్రైజ్,బహుమతులు అందించిన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్

**కొత్తూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిపారు.అనంతరం జాతీయ జెండా ఎగరవేసి జాతీయగీతం పాడారు.

**మాటిస్తే తప్పను.. సర్పంచ్ జగన్**

జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ తన ఉదారతతో అందరి ప్రశంసలు అందుకున్నారు.గత రెండు నెలల క్రితం నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన గ్రామానికి చెందిన క్రీడాకారులకు, విద్యార్థులకు తన సొంత నిధుల నుంచి నగదు బహుమతి (క్యాష్ ప్రైజ్) అందిస్తానని గతంలో మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఈ వేడుకల ప్రాంగణంలోనే విజేతలకు సర్పంచ్ తన చేతుల మీదుగా ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులు మరియు యువత క్రీడల్లో మరింతగా రాణించి పెంజర్ల గ్రామానికి, రంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి,సెక్రెటరీ గౌస్,మాజీ హెచ్ఎం కృష్ణారెడ్డి,వార్డు సభ్యులు రాముట్ల రాములు, దేశాల శారద జైపాల్, మైబూజీ,వేదాంత చారి,కావలి శేఖర్,ఆర్భాస్,మంద మాధవి,మాధవి,డీలర్ రాజేందర్ రెడ్డి,ఉపాధ్యాయలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా భవనంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

మహనీయుల సేవలు చిరస్మరణీయం
మనం స్వేచ్ఛగా ఉన్నామంటే వారి త్యాగఫలమే
స్వాతంత్ర సమరయోధుల సేవలను కొనియాడిన ఎమ్మెల్యే రంగారెడ్డి
ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

ఇబ్రహీంపట్నం ఆగస్టు 15 ప్రజా జ్యోతి: ఆగస్టు 15 భారతదేశ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజా భవనంలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకలకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాడు దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన స్వాతంత్ర సమరయోధులను వారు చేసిన త్యాగాలను ఎమ్మెల్యే కొనియాడారు. నేడు దేశంలో స్వేచ్ఛగా ఉన్నామంటే దానికి కారణం నాటి మహనీయుల త్యాగఫలమే నిదర్శనమని పేర్కొన్నారు. వారి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే అన్నారు. నేటి యువత వారి ఆశయాలను సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువతలో మార్పు రావాలని అప్పుడే దేశ గౌరవం కుటుంబ గౌరవం పెరుగుతుందని దేశాభివృద్ధిలో యువత యొక్క ప్రాధాన్యత ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. మహనీయుల బాటలో నడుస్తూ దేశ పౌరులమైన మనమందరం దేశ గౌరవాన్ని కాపాడాలని అన్నారు.. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి రంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ ఎస్సై చందర్ సింగ్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, కౌన్సిలర్లు, ఏఎంసి వైస్ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి పౌరులు

కోడి చెర్ల వార్డు సభ్యుడు సిహెచ్ నవీన్

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేసిన నవీన్

**కొత్తూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** నేటి బాలలే రేపటి పౌరులని కోడి చెర్ల వార్డు సభ్యుడు సిహెచ్ నవీన్ అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని కోడిచెర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కోడి చెర్ల వార్డు సభ్యుడు సిహెచ్ నవీన్ సొంత నిధులతో వాటర్ బాటిల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మక్తగూడలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ బోకుల శ్రీరాములు

పాఠశాలకు 20 కుర్చీలు అందజేసిన శ్రీను నాయక్

కొత్తూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని మక్తగూడలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం పాఠశాలకు పెద్దగుట్ట తండాకు చెందిన శ్రీను నాయక్ సొంత నిధులతో 20 కుర్చీలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు,పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన తెలిపారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ యువత బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ లావణ్య,ఉపసర్పంచ్ రాములు గౌడ్, వార్డు సభ్యులు బోకుల రాజు, దయ్యాల రజిత శ్రీను,కాట్నా లావణ్య శ్రీను,కృష్ణ,రాందాస్ నాయక్, చందర్ నాయక్,శివ లింగం,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,నాయకులు శంకర్ నాయక్,ఉపాధ్యాయులు సత్యం,మల్లేష్,గోపాల్,రమేష్,నాయకులు నరసింహ పాండు, శ్రీను,ఖాదర్,రవి,అంజయ్య, దాస్,పాండు,జగదీశ్వర్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్‌లో పలు ప్రాంతాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ

బోయిన్‌పల్లి, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ ప్రాంతాల్లో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ కాలనీలు, సంఘాల కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, ఆటో స్టాండ్లు తదితర ప్రాంతాల్లో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, గ్రీన్‌వుడ్ స్కూల్, మాస్టర్‌మైండ్, మేస్త్రి యూనియన్ కార్యాలయం, ఆర్ఆర్ నగర్, ఓల్డ్ ఏజ్ హోమ్స్, ప్రియదర్శిని హోటల్ ఆటో స్టాండ్, శ్రీ సాయి ఎంక్లేవ్, హెచ్ఏఎల్ పార్క్, హెచ్ఏఎల్ పార్క్ ఆటో స్టాండ్, శంకర్ ఎంక్లేవ్, మైత్రివనం కాలనీ, గౌరీనగర్ కమ్యూనిటీ హాల్, పీవీ ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్, సమతానగర్ కమ్యూనిటీ హాల్, వెస్లీ టీచర్స్ కాలనీ, ఎల్‌బీ నగర్, హనుమాన్ టెంపుల్, ఫ్రెండ్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో జెండా పండుగను నిర్వహించారు. అలాగే మల్లికార్జున్ కాలనీ సీనియర్ సిటిజన్ కమిటీ హాల్, భగత్‌సింగ్ ఆటో స్టాండ్, బృందావన్ కాలనీ, శాంతినికేతన్ కాలనీ, కార్ యూనియన్ డ్రైవర్స్ అసోసియేషన్, సెంట్రింగ్ ఆఫీస్, ఆనంద్ కాలనీ, ఎస్సీ బస్తీ, మాల బస్తీ, కేఎన్‌జీ మోటార్స్, హస్మత్‌పేట్ ఎస్సీ బస్తీ, గంగపుత్ర సంఘం, చెవిటి--మూగ పాఠశాల, లైన్స్ స్టోన్ కాలనీ తదితర ప్రాంతాల్లోనూ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. దేశభక్తి, జాతీయ ఐక్యత, అభివృద్ధి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమాల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఇజాజ్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, గడ్డం నర్సింగ్ రావు, ఖదీర్, లలిత గౌడ్, దేవి, ఖాటూన్, పద్మ, ఉమ తదితర నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బోయిన్‌పల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బోయిన్‌పల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నుచ్చు శివానంద్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం బోయిన్‌పల్లి అరేబియన్ బేకరీ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేస్తూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నుచ్చు శివానంద్ యాదవ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు అరవింద్ కిషోర్ నాయుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ పటేల్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎన్ఎస్‌యూఐ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మనీషా యాదవ్, యూత్ కాంగ్రెస్ మల్కాజిగిరి జనరల్ సెక్రటరీ వెంకట్ యాదవ్, నల్లోల రాజేందర్, బోయిన్‌పల్లి శంకర్, కుమారస్వామి, అదీల్ ఖాన్, విజయ్ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య**





**చేవెళ్ల, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** చేవెళ్లలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, ఏసీపి, పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మార్కెట్ యార్డుతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ పార్థసింహారెడ్డి, ఏసిపి కార్యాలయంలో ఏసిపి కిషన్ గౌడ్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణయ్య, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బన్సీలాల్, మార్కెట్ యార్డులో చైర్మన్ పెంటయ్య గౌడ్, స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ నరేందర్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, ఉద్యోగులు, ప్రజలు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో ఆర్డీవో కార్యాలయంలో విద్యార్థులకు నోట్బుక్స్ పెన్నులు ఆర్డీవో పంపిణీ చేశారు, ఈ వేడుకలలో ఎస్సై కోటేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ రాజేందర్ కుమార్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ బస్తి దావకాన సమీపంలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్**



**కూకట్ పల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, 248వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్, పాపిరెడ్డినగర్ బస్తీ దావఖానా సమీపంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కంటెస్టింగ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమం బీజేపీ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ నాయకత్వంలో, జిల్లా నాయకులు, డివిజన్ నాయకుల సూచనల మేరకు ఘనంగా నిర్వహించబడింది. అనంతరం పటేల్‌గుంట బీజేపీ కార్యాలయంలో బీజేవైఎం డివిజన్ కమిటీకి నూతన బాధ్యతలు, పదవులను అందజేశారు. బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. నూతన బీజేవైఎం డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులుగా సోడా అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా పి. రాహుల్ రాజ్, కరణ్, కోశాధికారిగా ఆనంద్, టి. శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ జి. సంతోష్ కుమార్, కార్యదర్శి సునీల్ కుమార్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు అనూప్ కుమార్, ఆకాష్ గౌడ్, కమిటీ సభ్యులు రోషన్ కుమార్, సాయి కుమార్ లను ప్రకటించారు. నూతనంగా బీజేవైఎం బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. యువతను ఏకం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**స్వరాజ్యమే లక్ష్యంగా అహింస పద్ధతిలో నాడు అనుసరించిన విధానాలు, చేసిన పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం**

**శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ శ్రీరంగం ఇందుమతి**




**కూకట్ పల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** చందానగర్ లోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ శ్రీరంగం ఇందుమతి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్తేజ పూర్వకమైన దేశ భక్తి గేయాలతో అందరిని అలరించాయి. ఈ సందర్భంగా శ్రీరంగం ఇందుమతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంతో నమ్మకంతో వారి భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని అన్నారు. వారి నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు కలలుగన్నస్వేచ్ఛాయుత, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యుడు నరేంద్రప్రసాద్, పాఠశాల కమిటీ సభ్యులు నాగభూషణరావు, రాంచంద్రా రెడ్డి, శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి**

**శంషాబాద్ డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**డివిజన్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి**



రాజేంద్రనగర్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా గ్రేట్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ ప్రదీప్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాలు చేస్తేనే మనకు స్వతంత్రం వచ్చిందన్నారు. వారి సేవలు ఇప్పటికీ మరువలేని వన్నారు. సమాజంలో ఐక్యత సోదర భావం దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాహుల్,దీపా మల్లేష్, మంచర్ల శ్రీనివాస్, రాజేందర్, హన్మంతు,వెంకటేష్ రెడ్డి,పరమేశ్వరి,డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



అల్వాల్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) అల్వాల్ సర్కిల్‌లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావుతో కలిసి మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం 191, 192 డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాజ్ జితేందర్ నాథ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీ కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. నాయకుల సమక్షంలో ప్రజల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో వేడుకలు ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రముఖులు, కాలనీ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**విమానాశ్రయంలో జాతీయ జెండా ఎగరవేసిన ఎయిర్పోర్ట్ సీఈవో కధీర్ కధీరవన్**



**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ చారిత్రాత్మక సందర్భంగా జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సీఈఓ కధీర్ కధీరవన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయానికి చెందిన వివిధ భాగస్వాములు పాల్గొని దేశభక్తి, జాతీయ గర్వాన్ని చాటుకున్నారు.
వేడుకల్లో భాగంగా నిర్వహించిన కవాతు, కేడీ9,కే9 యూనిట్ శునకాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశ ఐక్యత, స్ఫూర్తి, అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న భారతదేశ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ప్రతి కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.ం

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన మంచిరెడ్డి!



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 15 ప్రజా జ్యోతి:** శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించి, మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, సత్తు వెంకటరమణ రెడ్డి, కృపేష్ మడుపు వేణుగోపాల్ రావు, చీరాల రమేష్, సుల్తాన్, చిలకల బుగ్గరాములు, వినోద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల పోరాట ఫలితమే..



మన ఈ స్వాతంత్రం
80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో దీజీూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి
శనివారం నాంపల్లిలోని దీజీూ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
జాతీయ ఎగురవేసిన దీజీూ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు
కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఈటెల రాజేందర్, పార్టీ ముఖ్య నాయకుతో కలిసి వేడుకల్లో పాల్గొన్న దీజీూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కీర్తిరెడ్డి

# రుద్రాకాలనీ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆర్జీఐఏ సబ్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు**



**రాజేంద్రనగర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ శనివారం శంషాబాద్ లోని రుద్ర కాలనీలో నిర్వహించిన స్వతంత్ర వేడుకలకు ఆర్జీఐఏ ఎస్సై ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రుద్ర కాలనీ అధ్యక్షుడు కేవై ప్రణయ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు, ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, లౌకికత, విద్యా--ఉపాధి హక్కులతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.దేశంలోని విద్యార్థులు, యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు .80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు మరియు సామాజిక న్యాయ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, శివసాయి, బాలు , ప్రేమ్ కుమార్, నాని, సోహైల్, కిషోర్,కృష్ణ, జూన్,సుధీర్ బాబు,సన్నీ,బ్రహ్మాయా, జాషువా పాల్, టీంకుల్, ఇజ్రాయిల్,విశాల్, ప్రజమాన్,అనిల్, బంటీ,తరుణ్, బావేశ, రుద్రాక్ష, నిఖిల్,లక్కీ, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ సిటిజన్ కాలనీ లో ఐదేళ్ల బాలుడు అదృశ్యం

**సిటిజన్ కాలనీలో ఆడుకుంటూ కనిపించకుండా పోయిన అనాస్ షాబాజ్ ఖాన్**

**ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల గాలింపు**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (సిటీటైమ్స్):** చందానగర్‌లోని సిటిజన్ కాలనీ, శివాజీనగర్ సమీపంలో ఐదేళ్ల బాలుడు అనాస్ షాబాజ్ ఖాన్ కనిపించకుండా పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలుడి తాత అబ్దుల్ అజీజ్ ఖాన్ తన అనారోగ్యంతో ఉన్న సోదరి షానాజ్ భానును చూసేందుకు తన చిన్న కుమారుడు, ఇద్దరు మనవళ్లతో కలిసి మధ్యాహ్నం 2 గంటలకు ఆమె నివాసానికి వెళ్లారు. సోదరి అపార్ట్‌మెంట్‌లోని రెండో అంతస్తులో ఉండగా.. అబ్దుల్ అజీజ్ ఖాన్, ఆయన కుమారుడు ఆమెతో మాట్లాడుతుండగా ఇద్దరు మనవళ్లు సోదరి మనవరాలితో కలిసి కింద ఆడుకుంటున్నారు. సుమారు 2.30 గంటలకు పిల్లలు పైకి వచ్చి అనాస్ షాబాజ్ ఖాన్ కనిపించడం లేదని చెప్పడంతో కుటుంబ సభ్యులు వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. అయినా బాలుడి ఆచూకీ లభించలేదు. బాలుడి ఎత్తు సుమారు రెండు అడుగులు, ముఖం గుండ్రంగా, ఛాయ తెల్లగా ఉంటుంది. ఇంగ్లిష్ మాట్లాడతాడని తెలిపారు. బాలుడు కనిపించకుండా పోయిన సమయంలో లేత పసుపు రంగు టీషర్టు, నీలం రంగు జీన్స్ ప్యాంటు, స్పోర్ట్స్ షూస్ ధరించి ఉన్నాడు. బాలుడి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చందానగర్ పోలీసులను ఆశ్రయించారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే చందానగర్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

# ఇచ్చిన హామీ మేరకు రూ.21 వేల ఆర్థిక సహాయం

**మొయినాబాద్ 15వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి అప్పల సంధ్య సురేష్ యాదవ్**



మొయినాబాద్: **ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి)** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నామని 15వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి అప్పల సంధ్య సురేష్ యాదవ్ అన్నారు. వార్డుకు చెందిన శ్రీమతి ఓరిగె జయశ్రీ--శ్రీ ఓరిగె వినోద్ కుమార్ దంపతుల కనిష్ఠ పుత్రిక ప్రియదర్శిని వివాహం సందర్భంగా రూ.21,000 ఆర్థిక సహాయం అందజేశారు.

**ప్రియదర్శిని వివాహానికి ఆర్థిక భరోసా**

ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సేవకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సమయంలో తన వంతు సహకారం అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. వివాహ సందర్భంగా అందించిన రూ.21 వేల సహాయానికి ఓరిగె జయశ్రీ, ఓరిగె వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

**15వ వార్డులో జెండా ఆవిష్కరణ**

ఇదిలా ఉండగా 15వ వార్డులో కౌన్సిలర్ సంధ్య సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని ఐక్యతను చాటారు. వార్డు అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా పనిచేయాలని కౌన్సిలర్ పిలుపునిచ్చారు. మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

**ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని కౌన్సిలర్ సంధ్య సురేష్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. "ఇచ్చిన మాటకు కట్టుబడి... ప్రజా సేవే లక్ష్యం" అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.

# మైనేని ప్రసన్న జయంతి సందర్భంగా వైద్య శిబిరం

**ఉచిత క్యాన్సర్ పరీక్షలతో ప్రాణరక్షణ**

**బసవతారకం వైద్య బృందంతో 192 మందికి స్క్రీనింగ్**

**వ్యాధిపై అవగాహన పెంచుకోవాలన్న మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ దాసరి రాహుల్ ప్రదీప్**



**కూకట్‌పల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** :క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని సీనియర్ జర్నలిస్ట్, మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ దాసరి రాహుల్ ప్రదీప్ అన్నారు. తన తల్లి మైనేని ప్రసన్న జయంతిని పురస్కరించుకుని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో శనివారం కూకట్‌పల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. క్యాన్సర్ కారణంగా తన కుటుంబానికి జరిగిన నష్టం మరే కుటుంబానికి జరగకూడదన్న సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భాగ్యనగర్ కాలనీలోని మంత్రి గోల్డ్ అండ్ డైమండ్స్ వెనుక ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ వైద్య పరీక్షలు కొనసాగాయి. బసవతారకం ఆస్పత్రికి వైద్యులు కళ్యాణ్ చక్రవర్తి, కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్లు శ్రావణ్ కుమారి, సౌమ్య, అబ్దుల్, అదీబా అలీతో పాటు టెక్నీషియన్లు కలుపుకుని మొత్తం 16 మంది సభ్యులతో కూడిన వైద్య బృందం రోగులకు పరీక్షలు చేశారు.

**విస్తృతంగా స్క్రీనింగ్, పరీక్షలు**

ఈ శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 192 మంది పాల్గొనగా.. వారిలో 87 మంది పురుషులు, 105 మంది మహిళలు ఉన్నారు. వ్యాధి నిర్ధారణలో భాగంగా 61 మందికి ప్యాప్‌స్మియర్, 13 మందికి ఎక్స్-రే, 61 మందికి అల్ట్రాసౌండ్, 40 మందికి మామోగ్రఫీ, ఐదుగురికి సోనోగ్రఫీ పరీక్షలు నిర్వహించామన్నారు. మెరుగైన వైద్యం అవసరమని గుర్తించిన ఏడుగురిని తదుపరి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి రిఫర్ చేశామని తెలిపారు.

**వెయ్యి మందికి అన్నసమారాధన**

వైద్య శిబిరానికి సమాంతరంగా మధ్యాహ్నం ఒంటిగంటకు అదే ప్రాంగణంలో అన్నసమారాధన నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకరించిన బసవతారకం వైద్య బృందానికి, అహర్నిశలు శ్రమించిన తన టీం సభ్యులకు రాహుల్ ప్రదీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో స్థానికులు, టీం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహేంద్ర నగర్లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి )** మహేంద్ర నగర్ 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు నిమ్మల వెంకటేశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయి జాతీయ జెండాను ఆవిష్కరించారు ,అనంతరం కాలనీ లోని నూతన కమిటీని ఎన్నుకోవడంజరిగింది. కమిటీ
ప్రెసిడెంట్ గా నిశాంత్,
వైస్ ప్రెసిడెంట్ గా వికాస్ ,
జనరల్ సెక్రటరీగా వేణు గోపాల్ రెడ్డి,
ట్రెజరీ గా ప్రసాద్ రెడ్డి, మరియు కార్యవర్గ సభ్యులుగా నియమితులు అయ్యారు, కాలనీ లోని ఏ సమస్య వచ్చిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని అన్నిటిలో ముందు ఉండి పనులు చేయిస్తాం అని కొత్త గా ఎనికైన కమిటీ సభ్యులు తెలియజేశారు
.



# చేవెళ్ల పీఏసీఎస్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**రైతుల కోసం సీఎస్సీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**



చేవెళ్ల, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి): చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రైతులు, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకు ఏర్పాటు చేసిన సీఎస్సీ (కామన్ సర్వీస్ సెంటర్)ను ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఇకపై వివిధ ప్రభుత్వ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఒకే చోట పలు సేవలు పొందే అవకాశం కలగనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సీఎస్సీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సహకార సంఘం ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు, మున్సిపల్ వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగరవేసిన శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు**



**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావ్ అధ్యక్షతన అట్టహసంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావుల ప్రాణ త్యాగల ప్రతిఫలం అన్నారు. ఈ స్వతంత్రం భారతం ఇలాంటి భారతవనిని మనం అభివృద్ధి దిశగా నిలుపు కోవాలని పేర్కొన్నారు. యువత పెడదారి పడకుండా సక్రమంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ బుర్కుంట సతీష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, శంషాబాద్, కొత్వల్ గూడ డివిజన్ అధ్యక్షులు కొనమోల్ల శ్రీనివాస్, కోలన్ ప్రదీప్ రెడ్డి, కో ఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, జయ సింహ ,ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా నాయకులు భైరమోని మల్లేష్,మంచర్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, హన్మంతు, నాయకులు పరమేశ్వరి, జీవీబీ సాగర్, చంద్ర కాంత్ యాదవ్, శ్రీశైలం, మహేష్ యాదవ్, నగేష్ నాయక్, పరందములు, గుంటి చరణ్, శ్రీశైలం, సాయి, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ ఎస్‌హెచ్‌ఓకు జిల్లా ప్రశంసా పత్రం



**అల్వాల్, ఆగస్టు 15 ప్రజా జ్యోతి** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్వాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌కు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ప్రశంసా పత్రం లభించింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి సమక్షంలో ఐపీఎస్ అధికారి సురేష్ కుమార్ ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలంలోనే పలు కీలక కేసులను ఛేదించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రశాంత్ కీలకపాత్ర పోషించారు. విధుల్లో అంకితభావం, తక్షణ స్పందన, వృత్తి నైపుణ్యాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు ఆయన సేవలను ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు.ప్రశాంత్ నాయకత్వంలో అల్వాల్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. జిల్లా ప్రశంసా పత్రం అందుకున్న ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌ను అల్వాల్ పోలీస్ సిబ్బంది, స్థానికులు అభినందించారు. ప్రజా భద్రతకు ఆయన చేస్తున్న సేవలకు ఈ పురస్కారం నిదర్శనమని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మయోరా ఇండియా కార్మికుల సమ్మెకు సన్నాహాలు



**మేడ్చల్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**మయోరా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కార్మికులు వేతన ఒప్పందం కోసం గత మూడు సంవత్సరాలుగా కొనసాగిస్తున్న చర్చలు కొలిక్కి రాకపోవడంతో ఆగస్టు 17, 2026 నుంచి సమ్మెకు దిగనున్నట్లు శనివారం పత్రిక ప్రకటన ద్వారా ప్రకటించారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆధ్వర్యంలో వేతన ఒప్పందంపై కార్మికులు, యాజమాన్యం మధ్య పలుమార్లు చర్చలు జరిగినప్పటికీ యాజమాన్యం మొండి వైఖరితో చర్చలు ఫలప్రదం కాలేదని కార్మిక సంఘం ఆరోపించింది. తమ న్యాయమైన డిమాండ్లపై వేతన ఒప్పందం కుదుర్చకుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందని, కార్మికులను సస్పెండ్ చేయడం, ఉద్యోగాల నుంచి తొలగించడం వంటి చర్యలకు పాల్పడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని పేర్కొంది. దీంతో గత మూడు సంవత్సరాలుగా కార్మికులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపింది. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన సమావేశానికి కార్మిక సంఘం తరఫున జనరల్ సెక్రెటరీ జే. సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాయ రాజయ్య, బీ. శీను, కె. నరసింహ తదితరులు హాజరుకాగా, యాజమాన్యం సమావేశానికి హాజరు కాలేదని కార్మిక సంఘం తెలిపింది. దీంతో చర్చలు విఫలమయ్యాయని పేర్కొంటూ తమ సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో ఆగస్టు 17 నుంచి సమ్మె చేపట్టనున్నట్లు జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు సమ్మె నోటీసు అందజేసినట్లు కార్మిక సంఘం వెల్లడించింది.

# దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లలో ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు**

**కాటేదాన్ లోని బిజెపి పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గ్రేటర్ హైదరాబాద్ కొత్తలోని రాజేంద్రనగర్ జోన్ కాటేధాన్,మైలార్దేవుపల్లి డివిజన్లలోని బాబుల్ రెడ్డి నగర్, కాటేధాన్, శ్రీరాంనగర్, లక్మిగూడ, ఆనంద్ నగర్ లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని దేశభక్తి భావాన్ని చాటుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆడీకే జనార్ధన్, పాండు యాదవ్, బుచ్చిరెడ్డి, తలారి చిన్న, ఎల్వి రెడ్డి, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, మజార్, అంజమ్మ, లక్ష్మీ, రాజేష్, చెన్నమ్మ, గోపాల్ నాయక్, ప్రభుదాస్, తదితరులు పాల్గొనారు.

# శాంతినగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు



**ఉప్పల్,ఆగస్టు,15 ప్రజాజ్యోతి:** ఉప్పల్ శాంతినగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, విగ్రహ, సింహ వాహన, బలిపీఠం శిఖర ధ్వజస్తంభ, ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శనివారం ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు రజితపరమేశ్వర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ శర్మ,(కన్నయ్య పంతులు) డివిజన్ అధ్యక్షులు, ఈగ ఆంజనేయులుముదిరాజ్, సల్ల రాజిరెడ్డి,బజార్ జగన్నాథ్ గౌడ్,అలుగులా అనిల్, అల్వాల్ భాస్కర్, జనగాం రామకృష్ణ, సురేష్,తుమ్మల దేవి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, అఫ్జల్, కుసంగల సతీష్ ముదిరాజ్, ఈగ రాజేష్ ముదిరాజ్, సత్తి సత్యనారాయణ, ప్రేమ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, నరేష్ గౌడ్,కన్నమైన నరేష్ ముదిరాజ్, బట్కిరి కుమార్, రంగులు శేఖర్, మోహన్ నాయక్, రేణుక,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు.



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి )** 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ హాజరై జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి నినాదాలతో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్య్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు, జర్నలిస్ట్ లకు తమ హృదయపూర్వక స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, దేశభక్తి, ఐక్యత మరియు జాతీయ సమగ్రత వంటి విలువలను నిలబెట్టడం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఐక్యత, దేశభక్తి సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు నాగరాజుగౌడ్, మాట్లాడుతూ.... జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక రకాల ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తూ జర్నలిస్టులు పక్షాన నిలబడిన ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, బాలరాజు, సంజీవరెడ్డి, రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చిన్నబాబు, పి.శంకర్, జోగు వెంకటేష్, కోటేశ్వరరావు, సామల వెంకటేష్, సౌభాగ్య వతి,సురేష్,బబ్ బాయ్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ గ్లోబల్ స్కూల్లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



**మేడ్చల్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :** 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను జీడిమెట్ల విలేజ్‌లోని ఢిల్లీ గ్లోబల్ స్కూల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ నాగూర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్య్రం లభించిందని, వారి ధైర్యం, ఆదర్శాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వాతంత్య్రంతో హక్కులతో పాటు బాధ్యతలు కూడా వస్తాయని, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ క్రమశిక్షణ, నిరంతర శ్రమ, నిజాయితీని జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, విద్య, సాంకేతికత, ఆవిష్కరణలు, క్రీడల్లో రాణించి దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంతీయ భేదాలను పక్కనపెట్టి సోదరభావంతో జీవించాలని, కుల వివక్ష, హత్యలు, అత్యాచారాలు, హింసను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు నాటడం, నీరు, విద్యుత్‌ను వృథా చేయకపోవడం కూడా దేశసేవేనని, పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని నాగూర్ బాబు విద్యార్థులకు సూచించారు.

# పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి...

**నందమూరి జానకిరామ్ ట్రస్ట్ చైర్మన్ నందమూరి దీపిక జానకిరామ్...**

**శంకర్ పల్లి పట్టణంలో పాఠశాలల వద్ద త్రివర్ణ పథకాన్ని ఎగురవేసిన దీపిక జానకి రామ్..**



**శంకర్ పల్లి: ఆగస్టు 15( ప్రజా జ్యోతి)** పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని నందమూరి జానకిరామ్ ట్రస్ట్ చైర్మన్ నందమూరి దీపిక జానకిరామ్ అన్నారు. శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శంకర్ పల్లి పట్టణ కేంద్రంలోని అయ్యప్ప రెడ్డి గూడా ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించారు. అయ్యప్ప రెడ్డి కూడా కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్ లను, పండ్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతాని కోసం తన వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అవసరమయ్యే స్టేషనరీ, బ్యాగులు, నోటు పుస్తకాలు, పాఠశాలకు అవసరమయ్యే సామాగ్రిని త్వరలోనే అందించడం జరుగుతుందని తెలిపారు. కాగా చిన్నారులతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా గర్వంగా ఉందని తెలిపారు . విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి, బాధ్యత భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సదాలక్ష్మి, సుల్తానా, ఉపాధ్యాయులు ఎండి తహర్ అలీ, హర్షియ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే స్వాతంత్య్రం

**మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి**

**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**



**చేవెళ్ల, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** ఎందరో స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్య్రమని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్య్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల సేవలను తరతరాలు గుర్తుంచుకోవాలని అన్నారు. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ ఆశయాలైన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావాన్ని సమాజంలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత విద్య, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, యువత, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లోకల్ హెడ్ ఆఫీస్, హైదరాబాద్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని దేశభక్తి భావాన్ని, జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో, మన ఉమ్మడి వారసత్వం,విలువలను ప్రతిబింబించే సృజనాత్మక, ఆకట్టుకునే కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ నీలేష్ ద్వివేది హైదరాబాద్ కోటి ప్రాంతంలోని ఎస్‌బీఐ లోకల్ హెడ్ ఆఫీస్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్, సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశ గొప్ప వారసత్వానికి,లక్షలాది స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలకు,వంద కోట్లకు పైగా భారతీయుల ఆకాంక్షలకు ప్రతీకగా త్రివర్ణ పతాకం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్య్రంతో పాటు బలమైన బాధ్యతా భావం కూడా వస్తుందని ఆయన అన్నారు.ఎస్‌బీఐ ప్రస్థానం దేశ అభివృద్ధి, పురోగతితో విడదీయరాని విధంగా ముడిపడి ఉందని తెలిపారు. భారతదేశం ఆత్మవిశ్వాసంతో,ఆకాంక్షలతో, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో,తన ఖాతాదారుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఎస్‌బీఐ కూడా నిరంతరం రూపాంతరం చెందుతోందని చెప్పారు. యు నో వంటి కార్యక్రమాలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ను స్వీకరించడం ద్వారా బ్యాంకు డిజిటల్, కస్టమర్-కేంద్రిత సంస్థగా నిరంతరం మార్పు చెందుతోందని ఆయన వివరించారు.దీని ద్వారా కస్టమర్ అనుభవం,కార్యకలాపాల సామర్థ్యం, పోటీ సామర్థ్యం మరింత మెరుగుపడుతున్నాయని తెలిపారు.ఎస్‌బీఐ ఉద్యోగులు సంస్థను మరింత బలోపేతం చేసేందుకు ఆత్మపరిశీలన చేసుకుని అర్థవంతంగా తమ వంతు సహకారం అందించాలని చీఫ్ జనరల్ మేనేజర్ పిలుపునిచ్చారు.తరతరాలుగా దేశంతో కలిసి ప్రయాణిస్తున్న ఎస్‌బీఐ,రేపటి భారతదేశానికి కూడా అనుగుణంగా,ప్రజల విశ్వాసాన్ని కాపాడుతూ మరింత ప్రాధాన్యత కలిగిన సంస్థగా కొనసాగాలని ఆయన అన్నారు.ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ఎస్‌బీఐను మరింత బలమైన, విశ్వసనీయమైన, దేశానికి మరింత ఉపయోగకరమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు చిన్నదైనా అర్థవంతమైన ప్రతిజ్ఞ చేయాలని ఆయన సూచించారు.స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో సిబ్బంది,వారి కుటుంబ సభ్యుల చురుకైన భాగస్వామ్యంతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఉద్యోగుల పిల్లలు సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బంది,వారి పిల్లలను ఈ సందర్భంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి శ్రీమతి రష్మి ద్వివేది, ప్రెసిడెంట్, ఎస్‌బీఐ లేడీస్ క్లబ్, శ్రీ సతీష్ కుమార్, జనరల్ మే నేజర్, రంజీవయ్ ప్రతాప్,జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు,ఇతర సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు,ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్**



**కూకట్ పల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** ఆంగ్లేయుల నుండి భారతదేశాన్ని విడిపించేందుకు స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శేర్లింగంపల్లిలోని పలు కాలనీలు మల్లికార్జున వెల్ఫేర్ మాధవరం నగర్ పార్టీ కార్యాలయం, వెంకటేష్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలో జాతీయ జెండాను బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో బిల్డింగ్ కి సేఫ్టీ గ్రిల్స్ చేపించడానికి రూ.10,000 పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బండి సిద్ధులు, శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, నరేందర్, లక్ష్మీనారాయణ, పంతులు, శంకర్ గౌడ్, మల్లికార్జున్, కిషన్ రావు, నరసింహులు, రమణ, సాయి, యాదగిరి, పూర్ణ, నాగార్జున, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత..!

**సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్**



**నందిగామ, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యతగా తీసుకోవాలని నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అవి పెంచే బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు ఎల్. గ్రామంలో ఎటు చూసినా పచ్చదనం పరిశుభ్రత కనిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్ధయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి )** 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో నేడు జగద్గిరిగుట్ట, ఐడిపిఎల్, రాజీవగృహ కల్ప,మక్దుమ్ నగర్, లెనిన్ నగర్,షాపూర్ నగర్ తదితర ప్రాంతంలో జాతీయ జండా ఎగురవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శి స్వామి, మండల సహాయం కార్యదర్శులు హరినాథ్ రావు,రాములు ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,సిపిఐ నాయకులు సదానంద్,సహదేవ్ రెడ్డి,సామెల్,రవి రాములు, చందు, కుమార్, కీర్తి,నర్సింహా రెడ్డి, సాయి,శ్రీనివాస్,ఇమామ్ ,వెంకటాచారి, జంబూ,అరవింద్ ,శివారెడ్డి, వెంకటరెడ్డి,లక్ష్మణ్ లతో పాటు వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృషి స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మహనీయుల వేష ధారణలలో చిన్నారులు,**




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి )** గండిమైసమ్మ లోని కృషి స్కూల్ బ్రాంచ్ 3లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి చిన్నారులు మహనీయుల వేశాధారణలలో త్రివర్ణ పతాక జండాను చేతిలో పట్టుకొని హాజరయ్యారు . అననంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ ప్రిన్సిపాల్ పోరంకి నదియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశభక్తిని చాటారు.ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, పిల్లలను ప్రోత్సహిస్తూ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు,పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి.

# దేశభక్తులు--దేశద్రోహుల మధ్య పోరును ప్రజలు గమనించాలి: గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి )** స్వతంత్రం సాధించి 8 దశాబ్దంలో నేడు దేశభక్తులు దేశద్రోహుల మధ్య జరుగుతున్న పోరును భారత ప్రజలు గమనించాలి కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగదీర్ గుట్ట డివిజన్ బస్టాండ్ లో రోడ మేస్త్రి నగర్ డివిజన్ పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఎగురవేసి కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఒబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ నేడు భారతదేశంలో దేశభక్తుల మధ్య దేశద్రోహుల మధ్య రాజ్యాంగం పరిరక్షణ మధ్య విచ్ఛిన్నశక్తుల మధ్య 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నశీ భారత ప్రజలు లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుటకై ఏకం కావాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం గా మారిందని స్వాతంత్ర ఫలాలు పేదలకు అందినప్పుడే నిజమైన ప్రజాపాలనని అన్నారు జండా కార్యక్రమంలో జగదీర్ గుట్ట భవన నిర్మాణ కార్మికులు చంద్రయ్య ఆరోగ్య రెడ్డి బీరప్ప నగర్ మహిళా సమైక్య అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ రోడా మేస్త్రి నగర్ బేకిరి గడ్డలో నల్లగొండ జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గడ్డమీద పండగ కాజా సయ్యద్ పాశాతరులు పాల్గొన్నారు ఘనంగా స్వాతంత్ర దినోత్సవం జరుపుకున్నారు

# పదో తరగతి విద్యార్థులకు బొల్లారం వెంకట్ రెడ్డి ఆర్థిక సహాయం..

**15 మంది విద్యార్థులకు రూ.1.50 లక్షల చేయూత..**



**శంకర్ పల్లి: ఆగస్టు15( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ ఆవిష్కరించారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన 15 మంది విద్యార్థులకు పై చదువుల కోసం శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పొద్దుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ బోలారం వెంకట్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఒక్కో విద్యార్థికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థులు తమ చదువులను కొనసాగించేందుకు ఈ సహాయం ఉపయోగపడుతుందని వెంకట్ రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. గ్రామంలోని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను చదువుపై ప్రోత్సహించేందుకు వెంకట్ రెడ్డి చేస్తున్న సహాయాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ, ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోత్కులగూడలో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆస్కరించిన సర్పంచ్ జట్ట లావణ్య రమేష్**

**నందిగామ, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** నందిగామ మండల పరిధిలోని మోత్కులగూడ గ్రామంలో శనివారం 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని సర్పంచ్ జట్ట లావణ్య రమేష్ జాతీయ పథకాన్ని ఎగుర వేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల అరాచకాలతో ఎంతోమంది అమరులై ప్రాణ త్యాగాల స్వతంత్రాన్ని సాధించుకోగలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకు కృషి చేయాలి**

**బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ: ఏనుగుల తిరుపతి**




**బోయినపల్లి, ఆగస్టు 15.(ప్రజా జ్యోతి):** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద శనివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయోద్యమ నాయకుల త్యాగాలను స్మరించుకున్నారు.భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల ప్రాణత్యాగాలను దేశం ఎన్నటికీ మరువవదని నాయకులు పేర్కొన్నారు.వారు కలలుగన్న నవభారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న అంత్యోదయ సిద్ధాంతం ద్వారా సమాజంలోని చివరి వ్యక్తి వరకు రాజ్యాంగ ఫలాలు అందాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నవభారత నిర్మాణంలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం ఓల్డ్ బోయినిపల్లి ఉమ్మడి డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్, ఓల్డ్ బోయినిపల్లి చౌరస్తా, హరిజన బస్తీ, అంజయ్యనగర్, శ్రీదర్శన్ పాఠశాలల్లో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాల్లో నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి, మనోజ్, రమేష్, హర్జిత్ సింగ్, నల్లోళ్ల శేఖర్, భరత్, గిరీష్, సురేష్, శ్రీనివాస్, వెంకటేష్ చారి, శ్రీకాంత్, నర్సింహతో పాటు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**మున్సిపల్ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..**



**శంకర్ పల్లి: ఆగస్టు15( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని వార్డు కార్యాలయాల్లో, మండలంలోని గ్రామాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. వార్డు కార్యాలయాల వద్ద, గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట, యువజన సంఘాల ఎదుట ఆయా గ్రామాల సర్పంచులు త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సురేందర్, ఏఎంసీ కార్యాలయం వద్ద చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ జెండా కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యోగేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా హేమంత్‌కుమార్ జన్మదిన వేడుకలు



**కొంపల్లి ఆగస్టు 15(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దూలపల్లి డివిజన్ పరిధిలోని సుర కొంటి హేమంత్‌కుమార్ జన్మదిన వేడుకలను స్నేహితులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్, ఋషిరాజు, మురళి, కిరణ్, నరేష్, నరేందర్, ప్రవీణ్,అనిల్, మల్లేశ్ తదితరులు హేమంత్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పరస్పరం శు భాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# ఆల్విన్ కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన జగద్గిరిగుట్ట సిఐ సురేష్, కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్**




**కూకట్ పల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట సిఐ సురేష్ తో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ జెండా వందన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంగా జండావందన కార్యక్రంలో మనం అందరం పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. అలాగే మనవంతుగా చెడు సావసాలకు, వ్యసనాలకు బానిసలుగా కావద్దని సమాజంలో డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రమే పోలీస్ వ్యవస్థ తక్షణ కర్తవ్యంగా పనిచేస్తున్నామని, మీకు ఎలాటి అపత్కాలంలోనైన పోలిస్ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని, నిర్భయంగా మముల్ని సంప్రదించొచ్చని సిఐ సురేష్ అన్నారు. అదేవిదంగా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సర్దార్ భగత్ సింగ్ నూతన విగ్రహం ఆవిష్కరించుకోవడం గర్వాంగా ఉందని నాయకులు జిల్లా గణేష్ అన్నారు. ప్రతిఒక్కరు దేశాన్ని ప్రేమిచాలని ఈ జండా పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొని దేశభక్తిని చటాడం అందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సార్ధర్జి కాలనీ, హనుమాన్ నగర్, జయసెంకర్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# మహారాజ్ పేట్ గ్రామపంచాయతీలో జెండా ఎగురవేసిన సర్పంచ్ వడ్ల సుజాత నరసింహా చారి..



**శంకర్ పల్లి: ఆగస్టు 15( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలం మహారాజ్ పేట్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా 80 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం గ్రామ సర్పంచ్ వడ్ల సుజాత నరసింహ చారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ గ్రామ ప్రజల కొరకు ఉచితంగా చెప్పులు, గొడుగులు సరి చేసుకోవడానికి సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు మెంబర్లు ఇర్ఫాన్, హరి ముదిరాజ్, లక్ష్మణ్, తూర్పాటి కళమ్మ శ్రీను, గడ్డమీద మంగమ్మ, కుశాల్ విజయలక్ష్మి యాదయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమ




**హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్**

శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి): హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఈ వారం 198వ శనివారం చందానగర్ గంగారం లోని హోప్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు.ఈ సందర్భంగా చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ లేదు. గత 198 వారాలుగా ఎలాంటి ఆటంకం లేకుండా ఈ సేవ కొనసాగడం మా ఫౌండేషన్ సభ్యుల అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పేదలు, వృద్ధులు, కూలీలు సహా సుమారు ఎంతమందికి పెట్టారో ఆ సంఖ్య మందికి వేడి వేడి భోజనం పంపిణీ చేశారు. అన్నదానంలో రైస్, సాంబారు,కూర,పెరుగు వడ్డించారు.ఫౌండేషన్ సభ్యులు,వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అన్నదానానికి సహకరించిన దాతలు చైర్మన్ విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా ఈ సేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తాం అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.